# రూప్ సింగ్ తండాలో తీరిన నీటి కొరత

- నూతన బోర్‌ను ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు గుగులోత్ దస్రూ నాయక్
- ఆనందం వ్యక్తం చేసిన రూప్సింగ్ తండావాసులు



**తొలి అక్షరం/మరిపెడ జులై 26:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం రూప్సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఓ కార్యక్రమానికి హాజరైన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామానికి త్రాగునీటి సమస్య లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో బోర్ మరియు పైప్ లైన్ వేయించి గ్రామానికి త్రాగునీరు సమస్య లేకుండా చేసి గ్రామానికి నీటిని అందించాం అన్నారు దీనికోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దస్రు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలు ఇచ్చిన పథకాలను ప్రజలకు తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు మరియు గ్యాస్ సబ్సిడీ మరియు రైతు బంధు రేషన్ కార్డులు సన్న బియ్యం బోనస్ 500 రూపాయలు ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా చాలా ఉన్నాయి అన్నారు అలాగే ఇందిరమ్మ ఇండ్లు గ్రామాల్లో కొంతమందికి ఇచ్చాము మిగతా వారికి కూడా ఇస్తాము ఇందిరమ్మ ఇండ్లు అనేది నిరంతర ప్రక్రియ అందరికీ ఇల్లు వస్తాయి దిగులు పడాల్సిన పనిలేదు ఉగాది తర్వాత కొత్త పెన్షన్లు కూడా వస్తాయి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండండి అని కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్ మరియు కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు శ్రీపాల్ రెడ్డి ఉపేందర్ శ్రీధర్ రెడ్డి పార్టీ నాయకులు మరియు గ్రామ నాయకులు లచ్చిరాం వెంకన్న పాల్గొన్నారు

# మండల కేంద్రంలో మమ్మురంగా ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీలు

- తనిఖీలు చేస్తున్న ఏడీఏ వి విజయ్ చంద్ర ఏవో బోడ వీరసింగ్
- యూరియా ఫర్టిలైజర్స్ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు
- స్టాక్ ఉన్న విక్రయించకుంటే లైసెన్సుల రద్దు



**తొలి అక్షరం/మరిపెడ జులై 26:** మహబూబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు శనివారం మరిపెడ మండలంలో వివిధ ఫర్టిలైజర్స్, సీడ్స్, ఎరువుల దుకాణాలలో ADA, AO tech(Sridevi) and AEOలతో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి వీరసింగ్. ఏవో వీరసింగ్ దుకాణాలలోని స్టాకును నిల్వ ఉన్న ప్రస్తుత స్టాకు వివరాలు ఆన్లైన్ రిజిస్టర్ గోడౌన్‌లు క్రాస్ చెక్ చేశారు. రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్లు పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్టాకు అందుబాటులో ఉన్న పంపిణీ అమ్మకాలు చేయకుంటే వారి యొక్క లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని ఏవో వీరసింగ్ తెలిపారు.ప్రస్తుత సీజన్ అనుగుణంగా మండలంలో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందా ల్సిన అవసరం లేదన్నారు.ఫర్టిలైజర్స్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన యూరియా ఫెర్టిలైజర్స్ కి విత్తనాలకి ప్రతి బస్తా కి తప్పనిసరిగా బిల్లులు రసీదులు రైతులకు ఇవ్వాలని వారు కోరారు.కల్తీ విత్తనాలు ఎరువులు, విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో వీరసింగ్ తెలిపారు. .మండలం లో ఉన్న ప్రైవేట్, సొసైటీ, రైతు ఆగ్రోస్ సేవ కేంద్రాలు అన్ని షాపులలో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది. AEOలు మరియు షాపు యజమానులు పాల్గొన్నారు